International Journal of
Multidisciplinary
Educational Research

ISSN: 2277-7881
JISRAF Impact Factor: 7.816
Index Copernicus Value: 5.16
International Scientific Indexing Value: 2.286
Published by: Sucharitha Publications
Visakhapatnam -530 003, Andhra Pradesh – India
Email: victorphilosophy@gmail.com
Mob: 09247782851

# Certificate of Publication

Dear Author(s)

**Greetings from IJMER**

It is indeed our pleasure to inform డా. జంపాల అనురాధ that your article titled " మహాభారతశాంతి పర్వం గృహస్థాశ్రమ ధర్మ చర్చ " has been published in our Peer Reviewed and Referred International Journal of Multidisciplinary Educational Research (IJMER) Volume (10),Issue 7(-4),July (Month) 2021 (Year), with JISRAF Impact Factor 7.816, Index Copernicus Value 5.16 & International Scientific Indexing Value: 2.286,of IJMER Published by Sucharitha Publications, Visakhapatnam.On behalf of IJMER, we hope to build a life long association with you and expect your continuous support. We hope to receive your contribution in terms of paper submissions and subscriptions as well. It will be our pleasure to collaborate with you for future endeavors and promotion of the initiatives carried out by IJMER. UGC approved Journal: Serial No. 41602(2017)and registered in Publons Group (Web of Science) and Scopus Review ID: A2B96D3ACF3FEA2A (UP).This article is belongs to the Telugu International Conference on భారతీయ సాహిత్యం – ఆశ్రమ ధర్మాలు,organized by Govt. Degree College, Sadasivpet.

**Thanks & Regards**

Sincerely Yours

Dr. K. VICTOR BABU

2277-7881

Social Sciences, Humanities, Commerce & Management, Engineering & Technology, Medicine, Sciences, Art & Development Studies and Law
www.ijmer.in

Scanned with CamScanner

ISSN: 2277-7881 : Peer Reviewed & Refereed International Journal
IJMER,Volume10, Issue 7 (4) July, 2021
Impact Factor: 7.816, IC Value: 5.16, ISI Value :2.286

# International Journal of Multidisciplinary Educational Research®

(Humanities, Social Science, Commerce, Management, Engineering, Law, Technology and Sciences)

Art, Social Sciences, Humanities, Commerce, Management, Engineering, Technology, Medicine, Sciences, Development Studies, Religion, Literature

International Journal of Multidisciplinary Educational Research

International Journal of Multidisciplinary Educational Research

ISSN 2277-7881

IJMER

"It Nourishes and Enhances Wisdom - A Boon of Study"

Monthly - International Journal of Multidisciplinary Educational Research

# భారతీయ సాహిత్యం - ఆశ్రమ ధర్మాలు

## అంతర్జాతీయ అంతర్జాల సదస్సు

Indexed & Listed at :
Ulrich's Periodicals Directory @, ProQuest.U.S.A
International Regd.

Editor-in-Chief
Dr.Victor Babu Koppula

Scanned with CamScanner

CONTENTS

Volume 10, Issue 7(4), July 2021


| Sl. No | Author and Article Name | Page No |
|---|---|---|
| 1. | చతుర్విధాఆశ్రమాలు – మానవ శ్రేయస్సు<br>మానస చెన్నప్ప | 1 |
| 2. | భారతీయ సాహిత్యం – గృహస్థాశ్రమ ధర్మం<br>ఎ. వెంకటప్రసాదు | 5 |
| 3. | ఆదర్శ గృహస్తునిగా శ్రీరాముడు<br>ఒభిన్ని శ్రీహరి | 8 |
| 4. | వేయి పడగలు - గృహస్థాశ్రమ ధర్మం<br>అవధానం సుజాత | 12 |
| 5. | అన్నమయ్య సంకీర్తనల్లో గృహస్థాశ్రమ ధర్మాలు<br>వి.కృష్ణవేణి | 15 |
| 6. | మహాభారతశాంతి పర్వం – గృహస్థాశ్రమ ధర్మ చర్చ<br>జంపాల అనురాధ | 17 |
| 7. | జీవన ధర్మాలు<br>వాడ్రేవు నాగమణి | 20 |
| 8. | త్యాగనైకే అమృతత్వమానశు<br>యస్.పి. కృష్ణవేణి | 22 |
| 9. | బ్రహ్మచర్యాశ్రమ ధర్మం<br>రాచపాలెం పురందేశ్వరి | 24 |
| 10. | మహాబహరతం లో బ్రహ్మచర్యాశ్రమము – కచదేవయాని కథ<br>సి. నరసింహులు | 26 |
| 11. | గృహస్థాశ్రమము శాకుంతులోపఖ్యనం<br>కాపర్తి స్వరాజ్యం | 29 |
| 12. | ఆముక్తమాల్యద – చతురాశ్రమాలు<br>కపిల భారతి | 35 |
| 13. | వానప్రస్తాశ్రమం – భీమేశ్వరపురాణం<br>చక్రహరి రమణ | 36 |
| 14. | ప్రాచీన సాహిత్యంలో గృహస్థాశ్రమప్రాశస్త్యం<br>యం. రామలక్ష్మి | 39 |
| 15. | వానప్రస్తానుశీలనం<br>యస్. బేబీ రమణి | 42 |
| 16. | An Unbelievable Story of Dabbawala<br>U. Jhansy | 44 |
| 17. | గృహస్థాశ్రమ ధర్మం<br>కోట లక్ష్మి అన్నపూర్ణ | 47 |
| 18. | దుష్యంతోపాఖ్యనం – గృహస్థాశ్రమ వైభవం<br>పైడిపాటి ఉమనాథ శర్మ | 49 |


Scanned with CamScanner

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2021); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:7(4), July: 2021
Online Copy of Article Publication Available: www.ijmer.in
Digital certificate of publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
*Article Received: 4th July*
*Publication Date:30th July 2021*
DOI: http://ijmer.in.doi./2021/10.07.66

# మహాభారతశాంతి పర్వం - గృహస్థాశ్రమ ధర్మ చర్చ

డా|| జంపాల అనూరాధ,
అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు శాఖ,
ఎస్.ఆర్ & బి.జి.ఎన్. ఆర్. గవర్నమెంట్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాళేజి,
ఖమ్మం - తెలంగాణ.

**ప్రవేశిక:**

మనిషికి కోరికలు సహజాతాలు. ఈ కోరికల్ని తీర్చుకొనేందుకు మనిషి చేసే ప్రయత్నాలు కూడా సహజాతమే. కోరికలు సఫలీకృతం అయినా కాకున్నా మనిషికి ఏదో ఒకదశలో మనిషి కోరికల్ని దూరం చేసుకోవాలని కాంక్షించడం కూడా సహజమే. మానవుని లోని ఈ చిత్రమైన ప్రవృత్తినిబాగా అధ్యయనం చేసిన మహర్షులు చేసినమార్గ దర్శనమో లేక వారి బోధల వల్ల మనిషే అలా మారి పోయాడో గాని ఈ విశిష్ట మానవ ప్రకృతిని నాల్గు విధాలుగా విభజించి పురుషార్థాలని నిర్వచించారు. అవే ధర్మ, అర్థ, కామ, మోక్షాలు. వీటి సాధన కోసం ఆశ్రమధర్మాలను ఏర్పాటు చేశారు. ధర్మాధ్యయనం కోసం బ్రహ్మ చర్యము, అర్థకామాలకు గృహస్థ ధర్మము, మోక్ష సాధనకు వానప్రస్థ, సంన్యాసము లను పాటించటం యుక్తమన్నారు. పై విభజన స్థూల మైనది. ధర్మసూక్ష్మాలతో కూడిన నిశిత పరిశీలనలో వివిధవర్ణాలకు, వివిధ ఆశ్రమ ధర్మాలు ప్రధానంగా వివరించటం అనేక శాస్త్రాలలో గమనించగలం. నిజానికి ప్రాచీన భారతీయ వాఙ్మయం అంతా ఏదో ఒక రూపంలో ఈ విషయాలనే ప్రస్తావిస్తుంది. చర్చిస్తుంది.

వాఙ్మయానికి మూలకందం మహాభారతం. వ్యాసమహర్షి కొంత భిన్నమైన సామాజిక దృష్టితో భారత సృష్టి చేశారు. ఎందుకంటే వేదశాస్త్రాలు - దేవ, పితృ, ఋషి ఋణాలతో మానవ జన్మ ఏర్పడుతుంది అని చెప్పాయి. వ్యాస మహర్షి వాటికి మనుష్యఋణాన్ని కూడా కలిపారు. సామాజిక దృష్టి కోణంలో ఇది చాలా ఆచరణీయ మైన అంశం. ఈ మనుష్యఋణాన్ని తీర్చుకొనే మార్గంగా భూతదయని ఉద్బోధించారు. ప్రాణులన్నిటిపై కరుణ కలిగి వుండటమే మనుష్య ఋణ విముక్తికి మార్గం. ఈ మార్గపు ప్రాతి పదికపై మానవ స్వభావ విశ్లేషణా దృష్టితో మహా భారత రచన సాగించారు. పంచమ వేదము, సకల శాస్త్ర సారము అయిన మహాభారతంలో పలు చోట్ల ధర్మ చర్చ విస్తారంగా నడుస్తుంది. అందులో భాగంగా ఆశ్రమధర్మ చర్చ కూడా పలుచోట్ల వుంది. యుద్ధానంతరం విరక్తుడై సన్యసించ దలచిన ధర్మజునితో సోదరులు, భార్య గృహస్థ ధర్మం యొక్క విశిష్టతను గూర్చి చర్చిస్తారు. శాంతి పర్వంలోని ఇతర సందర్భాలలో కూడా ఆశ్రమధర్మ చర్చ, గృహస్థ ధర్మ విశిష్టత, అర్థ ప్రాధాన్యతల గురించి పలు వివరణలు వున్నాయి. శాంతి పర్వం ఆధారంగా గృహస్థాశ్రమ విశిష్టతను స్థూలంగా పరిశీలించటం ఈ వ్యాస లక్ష్యం.

**ధర్మజుని సంన్యాస ప్రయత్నం:**

భారత యుద్ధానంతరం బంధు నాశానికి కారణమైనానని తీవ్ర మనోవ్యధకు గురియైన ధర్మరాజు ఒంటరిగా వానప్రస్థ, సంన్యాస ఆశ్రమాలు స్వీకరించే ప్రయత్నంలో ఇలా అంటాడు..

"అర్జునా! పరిగ్రహం (రాజ్యం, సంపద) కోరి నేను పాపం చేశాను. ఆ పరిగ్రహమే, జనన మరణ హేతువు. నేను పరిగ్రహం విడిచి, బంధ విముక్తి పొంది, శోకమమకారాలువదిలి ఎచటికైనా వెళతాను. త్యాగి జనన మరణ రహితుడని, త్యాగం చేసిన వాడు తిరిగి పాపం చేయలేడని వేదం చెబుతుంది. మోక్ష మార్గంలో బుద్ధిని దృఢ పరచుకొన్నవాడు ద్వంద్వాలకు అతీతుడై పరబ్రహ్మన్ని పొందుతాడు. అందుచేత నేను మిమ్మందరినీ విడిచి అడవులకు వెళతాను".

**అర్జునుడు - గృహస్థాశ్రమ ప్రస్తావన:**

ధర్మజుని ప్రయత్నాన్ని వారిస్తూ అర్జునుడు సుదీర్ఘమైన ధర్మ చర్చ చేస్తాడు. అందులో పలుచోట్ల గృహస్థ ధర్మాన్ని ఆ ధర్మ ఆచరణ లోని అర్థ,కామ విశిష్టతని అన్నకు వివరిస్తాడు. అర్జునుని మాటల్లో గృహస్థ ధర్మ ప్రస్తావన ఇలావుంది-

"దురదృష్ట వంతుడు, దరిద్రుడు, అనామకుడు, పుత్రులు లేని వాడు మాత్రమే బిచ్చమెత్తుకుని బ్రతకాలి తప్ప పౌరుషంతో సంపదను సాధించాలి అని అనుకోరాదు. సర్వసమృద్ధ రాజ్యం వదలి, పాపిష్టి భిక్షావృత్తితో జీవితం గడిపితే నిన్ను చూసి లోకం ఏమంటుంది? ప్రఖ్యాత రాజువంశంలో జన్మించి, భూమినంతా జయించి, ధర్మార్థాలన్నీ వదిలి మూఢునివై అడవికి వెళ్తావా! నీవురాజ్యం వదిలివెళ్తే దుష్టులు ఈ హవిస్సులని పాడు చేస్తారు. అప్పుడు ఆ పాపం నీకే తగులుతుంది. రాజా! అర్థంవల్లనే ధర్మం, కామం, స్వర్గం సిద్ధిస్తున్నాయి. నిజానికి ధర్మం, కామం, స్వర్గం హర్షం,క్రోధం , వేదాధ్యయనం, దమం - ఇవన్నీ ధనం వల్లనే జరిగేవి. ఈ ఐశ్వర్యరూప మైన మార్గమే శాశ్వతమైనది. ఇది దాతవరమనేమార్గం. చాలా సన్మార్గం. దీనిని వదిలి చెడు దారి పట్టకు.



Scanned with CamScanner

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2021); IC VALUE:5.16; ISI VALUE:2.28
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:7(4), July 2021
Online Copy of Article Publication Available: www.ijmer.in
Digital certificate of publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 6th July
Publication Date:30th July 2021
Cover Page
DOI: http://ijmer.in.doi./2021/10.07.66

అర్జునుని మాటల్లో అంతర్గతంగా అన్నను గృహస్థ ధర్మం వైపు రాజదృష్టి తో మరలించే ప్రయత్నాన్ని గమనించగలం. గృహస్థ ధర్మంలో ధర్మ బద్ధంగా అర్థ సంపాదన చేయాలనీ అర్థహీనుని అందరూ హీనంగా జాలిగా చూస్తారనీ అర్జునుడు వివరిస్తాడు.

తీవ్రమైన మనస్తాపంతో వున్న ధర్మజుడు, అర్జునుని మాటల్ని వినిపించుకోక తిరిగి వానప్రస్థ సన్యాస జీవనాల్ని ప్రశంసిస్తూ సుదీర్ఘంగా వివరణ యిచ్చి, తాను అడవికే వెళ్తానని చెబుతాడు.

**భీముడు అన్నకు గృహస్థ ధర్మ విశిష్టత తెల్పుట:**

"అన్నా! అలసత్వానికి అలవాటుపడిన నీ మనసు రాజధర్మాల యొక్క పరమార్థాన్ని గ్రహించలేక పోతుంది. ఈ అన్నమంతా ప్రాణానికే అని మేధావులు గ్రహించారు. స్థావరంకాని, జంగమం కాని అంతాప్రాణానికే భోజనం అని గ్రహించు. ఆపత్కాలంలో కాని, వృద్ధాప్యంలోకాని, ఇతరుల చేత దుర్గతి ప్రాప్తించినప్పుడు గాని సంన్యాసం కర్తవ్యమని శాస్త్ర వచనంగదా! తెలివిగల వారు మనం వున్న ఈ స్థితిలో సంన్యాసాన్ని ప్రశంసించరు. క్షత్రియ జాతిలో పుట్టి, ఈ విధంగా ఆలోచించటం ఒకవిధంగా ధర్మోల్లంఘనం కూడా, పుత్రులు, పౌత్రులు, దేవతలు, ఋషులు, అతిథులు ,పితృదేవతలు మొదలగు వారిని పోషించవ వసరం లేని ఒంటరి మాత్రమే అరణ్యవాసానికి యుక్త మైనవాడు. అరణ్యవాసమే మోక్షానికి మార్గమైతే అడవిలోని వృక్షాలు, మృగాలు, పక్షులూ స్వర్గం పొందాలిగదా! ఒక వేళ సంన్యాసం అనే కర్మరాహిత్య సిద్ధాంతం వల్లనే సిద్ధి పొందటం నిజమైతే ఎటువంటి కర్మ చేయని పర్వతాలు, వృక్షాలు కూడా సిద్ధి పొంది వుండాలి గదా! అన్నా నిజం గ్రహించు. ఈలోకమంతా వారి వారి కర్మల తోనే నిండి వుంది. అందుచేత కర్మలనే ఆచరించాలి. కర్మలు విడి చినవానికి మోక్షం లేదు".

**తిరిగి అర్జునుడు అన్నతో ఇలా అంటాడు.**

"అన్నా. వేదం చెప్పిన కర్మా చరణమే మానవునికి స్వర్గాన్ని ప్రసాదించే మార్గం. అటువంటి కర్మలకు సిద్ధి క్షేత్రమూ పుణ్య ప్రదమూ అయిన గృహస్థాశ్రమ మే గొప్పది. గృహస్థాశ్రమాన్ని చక్కగా నిర్వర్తించటమే దుష్కరం . ఈ గృహస్థ విధిలో చేసే కర్మ రూపతపస్సే ప్రజలకి శ్రేష్ఠం. బ్రహ్మచర్యాది వ్రతాలన్నీ మధ్యమ తపస్సులే.గృహస్థ ధర్మాన్ని పాటిస్తూ ఉదయ సాయంకాలాల్లో అతిథి, దేవతా, పితృదేవతా, కుటుంబ సభ్యులకు పెట్టగా మిగిలిన దాన్ని భుజించే గృహస్థు విఘసాశువు అనబడతాడు. అతడు ఎవ్వరూ కదల్చ లేని ఉన్నత స్థానం పొందుతాడు.గృహస్థధర్మం అంత గొప్పది."

ఈ విధంగా భీమార్జునులు పలు పలు విధాలుగా అనేక ఉదాహరణలతో కూడిన ఉపాఖ్యానాలు జోడించి గృహస్థధర్మం యొక్క గొప్పదనాన్ని ధర్మజానికి వివరించి అతనిని వానప్రస్థాశ్రమ ప్రయత్నం నుండి విరమించే ప్రయత్నం చేస్తారు.

**నకులుని గృహస్థధర్మ ప్రశంస:**

మితభాషి అయిన నకులుడు కూడా ధర్మజునికి గృహస్థాశ్రమ ధర్మ ప్రాధాన్యాన్ని వివరిస్తూ ఇలా అన్నాడు.

"అన్నా! త్రాసులో ఒక వైపు గృహస్థాశ్రమం, మరోవైపు మిగిలిన బ్రహ్మచర్య, వానప్రస్థ, సంన్యాసము వుంచి తూచగా గృహస్థాశ్రమం లోనే కామము, స్వర్గము వున్నాయని మహర్షులు గ్రహించారని ప్రాజ్ఞులు చెబుతారు. కనుక ఇదే సన్మార్గం. మూఢునివలె సంసారం వదలి అడవులకు వెళ్ళేవాడు త్యాగి కాడు. శమం, దమం, ధైర్యం, శుచిత్వం, ఆర్జవం, యజ్ఞం, స్థిరత, ధర్మం అనే గుణాలతో కూడిన ప్రవర్తన మహర్షులకు హితమైనది. ఇవి గృహస్థ ధర్మంలో పితరులకు, దేవతలకు, అతిథులకు చేసే సేవా గుణాలు. గనుక ప్రశంసార్హాలు. ఈ గృహస్థధర్మంలో ప్రవర్తించే త్యాగికి ఎన్నడూ భ్రష్టత కలగదు."

**సహదేవుడు గృహస్థ ధర్మాన్ని కీర్తించుట:**

"అన్నా! ఏదో ఒక మార్గం పట్టుకు వ్రేలాడటం కన్నా తెలివిగలవాడు పూర్వులు నడిచిన మార్గంలో నడుస్తాడు. ఈ గృహస్థాశ్రమ ధర్మమే గనక అధమమైనది అయితే, స్వాయంభువ మనువు మొదలైన చక్రవర్తులు అందరూ ఇదే మార్గాన్ని ఎందుకు అనుసరించారు? వారంతా కృత, త్రేతాది యుగాల పర్యంతం ఈ భూమిని అనుభవించిన వారేకదా! అన్ని ప్రాణుల లోపలా బయటా వుండే స్వభావాన్ని చూడు. ఎవరు ఆత్మ రూప దర్శనం పొందుతారో వారే భయవిముక్తులవు తారు" అని వినమ్రంగా గృహస్థ ధర్మ విశిష్టతని అన్నకు గుర్తు చేశాడు సహదేవుడు.

**ద్రౌపది వివరణ :**

చివరిగా ధర్మజునికి ద్రౌపది కూడా గృహస్థ ధర్మంతో బాటు క్షత్రియ దండనీతిని గుర్తు చేస్తూ ఇలా అంది : "నిర్వీర్యుడైనవాడు భూమిని పాలించలేడు. ధనం పొందలేడు. అటువంటి వాని యింట్లో బురదలో చేపల వలె పుత్రులు కూడా మనలేరు.సర్వప్రాణుల మీద

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881; IMPACT FACTOR :7.816(2021); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer Reviewed and Refereed Journal: VOLUME:10, ISSUE:7(4), July: 2021
Online Copy of Article Publication Available: www.ijmer.in
Digital certificate of publication: http://ijmer.in/pdf/e-Certificate%20of%20Publication-IJMER.pdf
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: 4th July
Publication Date:30th July 2021
DOI: http://ijmer.in.doi./2021/10.07.66

మైత్రి, దానము, అధ్యయనము, తపస్సు అనేవి బ్రాహ్మణ ధర్మాలు తప్ప రాజధర్మాలు కావు. రాజు లందరికీ ఇష్టులై పూర్వం మాంధాత, అంబరీషుడు భూమి మీద కీర్తి తో వెలుగొందినట్లే నీవూ వెలుగొందుతావు. ప్రజలందరినీ ధర్మంతో రక్షిస్తూ భూదేవిని పాలించు. రాజోత్తమా మనను పాడు చేసుకోకు."

శాంతి పర్వం ప్రారంభంలోనే గృహస్థా శ్రమధర్మ ప్రాధాన్యత గురించి విశేషమైన చర్చ వుంది. వ్యాసవిస్తరణ భీతి వల్ల క్లుప్తంగా విశదీకరించటం జరిగింది.

**భీష్ముని ఆశ్రమ ధర్మ వివరణ:**

శాంతి పర్వం 61 వ అధ్యాయంలో భీష్ముడు ధర్మజునికి ఆశ్రమ ధర్మాల్ని సుదీర్ఘంగా వివరిస్తాడు.

'ధర్మజా! ఆశ్రమధర్మాలు, వాని కర్మములు చెబుతాను విను. బ్రహ్మచర్యం, మహాశ్రమమైన గార్హస్థ్యం, వానప్రస్థం, భైక్షచర్యం (సంన్యాసం) అని నాలుగు ఆశ్రమాలు. వీటిలో నాల్గవదాన్ని బ్రాహ్మణులు స్వీకరించారు. గృహస్థధర్మం లో భార్యతో తృప్తిపడాలి. ఋతుకాలాల్లోనే సంసారం చెయ్యాలి. వేదశాస్త్ర ధర్మాచరణ చేయాలి. మితంగా భుజించాలి. ధూర్తత, కుటిలత వుండరాదు. దేవతారాధనాసక్తి కలిగి వుండాలి. కృతజ్ఞత కలవాడై సత్యం మాత్రమే పలకాలి. మృదువుగా, క్రూరత్వం లేకుండా సహనశీలిగా వుండాలి. గురుజన శాస్త్ర విధేయత కలిగి వుండాలి. హవ్యము, కవ్యము పట్ల శ్రద్ధ కలిగివుండాలి. సదా ద్విజలకు అన్నం పెట్టాలి. మాత్సర్య రహితంగా అన్ని ఆశ్రమ వాసులకు దానం చెయ్యాలి. వేదవిహిత కర్మలలో నిష్ఠ పాటించాలి. ఈ 'లక్షణాలున్న గృహస్థుకు కూడా మోక్షం లభిస్తుంది". అని భీష్మపితా మహుడు ధర్మజునికి గృహస్థాశ్రమ విశిష్టతని వివరించటమేగాక " సర్వప్రాణుల మీద దయ చూపిస్తూ, అక్రూరంగా ప్రవర్తించే వానికి అన్ని ఆశ్రమాల వారూ పొందే ఫలితం కలుగుతుంది". అని ధర్మ సూక్ష్మాన్ని వివరించి చెబుతాడు.

**ముగింపు:**

మహా బారతం శాంతి పర్వంలో అనేక పర్యాయాలు వర్ణ ధర్మాలు, ఆశ్రమ ధర్మాలు గురించి విశ్లేషణాత్మకమైన చర్చారూపక వివరణలు వున్నాయి. వీటన్నిటి ద్వారా ఆశ్రమ ధర్మాలు భారత కథా కాలం నాటికి వర్ణాలను బట్టి మారుతూ వున్నాయని గ్రహించగలం. ఏ వర్ణానికైనా గృహస్థాశ్రమ ధర్మమే క్లిష్టమైనది. ప్రముఖమైనది అని అర్థం చేసుకోగలం. గృహస్థధర్మంలో అనేక బాధ్యతల నడుమ కర్మ చేస్తూ కర్మను ఆపాదించుకోక తామరాకు మీది నీటి బొట్టులా నిష్కామంగా వుండటం అనేది అత్యంత క్లిష్టమైన తపస్సు. దానిని నిర్వర్తించిన గృహస్థు నిజంగానే మోక్ష ప్రాప్తికి అర్హుడే.

అనేకానేక ధర్మ సూక్ష్మాలతో కూడిన వివరణలతో భారతంలోని శాంతిపర్వం గొప్ప నిధిలా గోచరిస్తుంది. ఈ ఆశ్రమ ధర్మాలకు సంబంధించి మహాభారత పరంగా విశిష్టమైన పరిశోధన జరగాల్సివుంది.

**ఉపయుక్తం:**

వ్యాస మహాభారతం (తెలుగువచనం) శాంతి పర్వం -1
రచన - డా|| తిప్పాభట్ల రామకృష్ణ మూర్తి, డా|| సూరారం శ్రీనివాసులు.
ప్రచురణ: శ్రీలలితాత్రిపురసుందరీ ధార్మిక పరిషత్
విజయవాడ.
ప్రథమ ముద్రణ: 2010



Scanned with CamScanner

ప్రభుత్వ డిగ్రీ కళాశాల : చేబ్రోలు
NAAC WITH B GRADE
(ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాల)
చేబ్రోలు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఇండియా.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల : కోవూరు
స్టవ్ బీడీ కాలనీ, పెద్దపడుగుపాడు, కోవూరు టౌన్,
నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఇండియా.

భావవీణ ప్రత్యేక సంచిక
Journal of Literary, Culture & Language Studies
Vol. 19 - Issue. 03 - Spl. Edition - March 2022 - ISSN No. : 2456-4702

# తెలుగు సాహిత్యం - మహిళ

అంతర్జాల జాతీయ సదస్సు
3 - 4 మార్చి 2022



నిర్వహణ:
తెలుగు విభాగం
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చేబ్రోలు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కోవూరు, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

Scanned with CamScanner

| | | |
|---|---|---|
| 90. స్త్రీవాద సాహిత్యానికి "ఆరంజ్యోతి" - ఓల్గా | - కప్పల శ్రీరాములు | 359 |
| 91. మాజేటి జయశ్రీ కథల్లో - మహిళ | - ఎస్. శశికళ | 363 |
| 92. శతక సాహిత్యం - స్త్రీ | - డా॥. పి. రమాదేవి | 368 |
| 93. గురజాడ అప్పారావు గారి 'కన్యాశుల్కం' నాటకం - మధురవాణి.. | - డా॥. బి. సరస్వతి & - డా॥. జి. శ్రీనివాస్ | 372 |
| 94. కార్యనిర్వహణాధికారిగా మార్గదర్శకత్వం వహించగల స్త్రీ మూర్తి తార | - డా॥. గోపవరం పద్మప్రియ | 375 |
| 95. బండి నారాయణస్వామి కథానికలు - స్త్రీ అస్తిత్వస్పృహ | - డా॥. జెన్నె యోగీశ్వరనాయుడు | 379 |
| 96. "రాముడుండాడు - రాజ్జి వుండాది" - వెనుకబడిన కులాల వృత్తి జీవనం" | - డా॥. యమ్. విజయశ్రీ | 383 |
| 97. విస్మృత ధీర - యశోబుద్ధ | - డా॥. జి. స్వర్ణలత | 385 |
| 98. ముదిగంటి సుజాతారెడ్డి "మరో మార్క్స్ పుట్టాలె!" కథలు-మహిళా దృక్పథం | - జె. కోమలా ప్రియదర్శిని | 389 |
| 99. ఆధునిక సాహిత్యంలో డా॥ జోత్స్న ప్రభగారి కవిత్వ 'కలల పరిమళం'-పరిశీలన | - అలువాల మహేందర్ | 391 |
| 100.సాహితీ రుద్రమ ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ | - డా॥. వి. శ్రీదేవి | 395 |
| 101. మార్క్సిస్టు దృష్టిలో మహిళ | - డా॥. మానెమ మునిరత్నం | 404 |
| 102.సుల్తానీ నాటకం-లంబాడి స్త్రీ జీవిత చిత్రణ | - డా॥. పి.భగ్గు నాయక్ | 410 |
| 103.మైదానం రాజేశ్వరి | - లలిత సాహుకారు | 415 |
| 104.ముస్లిం మైనారిటీ కథా సాహిత్యంలో - మహిళ | - డా॥. ఎం. ఫామిద బేగం | 417 |
| 105.స్త్రీశక్తి ప్రతీక - ఉభయభారతి | - డా॥. యస్. దివిజాదేవి | 421 |
| 106.షెహనాజ్ కథల్లో - సర్దుబాటు | - డా॥. సిరిగిరెడ్డి గంగాదేవి & - ఆచార్య కొలకలూరి మధుజ్యోతి | 425 |
| 107."రామకథను మలుపు తిప్పిన మహిళలు" | - యం. ప్రదీప్ | 427 |
| 108.1990 దశకపు పూర్వ తెలుగు కథ - దళిత మహిళ | - డా॥. జంపాల అనూరాధ | 429 ✓ |
| 109.ఆంధ్ర మహాభాగవతము - మహిళ | - డా॥. కె.వి. సత్యనారాయణ | 432 |
| 110. ఆంధ్ర మహా భారతము - కుంతి మాతృత్వము | - డా॥. భూక్య జ్యోతి | 437 |
| 111. రామాయణంలో మహిళల పాత్ర | - డా॥. ఆర్. అరుణాదేవి | 440 |
| 112. 90 వ దశకంలో స్త్రీవాదం - మహిళ | - డా॥. పత్తూరి శ్రీనివాసులు & - డా॥. కె. బలరామ్ | 443 |
| 113. ఐతిహాసిక నారీమణుల మాతృ సందేశం | - వడ్డాది బాలగాయత్రీ | 446 |
| 114. కవయిత్రి షాజహాన కవిత్వం - ముస్లిం మహిళల వేదన | - బసవరాజప్ప | 449 |



Scanned with CamScanner

# 1990 దశకపు పూర్వ తెలుగు కథ - దళిత మహిళ

- డా॥. జంపాల అనూరాధ, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ తెలుగు, ఎస్.ఆర్. & బి.జి.ఎన్.ఆర్. ప్రభుత్వ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల (ఎ), ఖమ్మం, తెలంగాణ.

తెలుగు కథలో దళిత మహిళల చిత్రణని విశ్లేషించటం ద్వారా 1990కి పూర్వమున్న సామాజిక నేపథ్యాన్ని దళిత స్త్రీ కోణం నుంచి పరిశీలించటం ఈ వ్యాస లక్ష్యం. దళిత మహిళకు ఆనాటి తెలుగు సమాజంలో వున్న స్థానం, అప్పటి ఆమె మానసిక చిత్రణ, ధిక్కార స్వరం, వివక్షకు బలికావటం మొదలైన అంశాల్ని గమనించటం ద్వారా ఆనాటి సామాజిక, సాహితీ గమనాన్ని పరిశీలించటం వ్యాస ఉద్దేశం. పై పరిశీలన, విశ్లేషణల ద్వారా ఆధునిక పరిశోధకులకు కొంతమేర సమాచార మార్గదర్శనం చేయటం వ్యాస ప్రయోజనం.

1990 దశకం, దానిముందు రచించిన తెలుగు కథల నుండి దళిత మహిళ పాత్రల దృష్ట్యా, ఆ పాత్రల విభిన్నమైన చిత్రణ దృష్ట్యా కథల్ని విశ్లేషించాను. కథల విభిన్న పార్శ్వాలను స్పృశిస్తూ ఒక నిర్దిష్టమైన అంచనాతో మహిళా పాత్రల్ని గమనించి, రచయితలు ఆయా పాత్రలకి ఇచ్చిన ముగింపులని చర్చించాను. తద్వారా సామాజిక అంశాలపై అవగాహనతో సమగ్ర విశ్లేషణ చేసి ఉపయుక్త సమాచారమివ్వటానికి ఈ వ్యాసం ప్రాధాన్యత నిచ్చింది.

## ఉపోద్ఘాతం :

శతాబ్దాలుగా అస్పృశ్యులై వెలివేయబడిన దళితులు, ఆధునిక భారతంలో కూడా అనేక పేర్లతో పిలువబడేవారు. ఎక్స్‌టీరియర్ కాస్ట్స్, అవుట్ కాస్ట్స్ అని 1930 దాకా పిలువబడిన ఈ కులాలు ఆ తర్వాత బ్రిటీష్ ప్రభుత్వ చట్టంతో షెడ్యూలు కులాలుగా మారాయి. 1932 సెప్టెంబర్ 30న బొంబాయిలో మాలవ్యా అధ్యక్షతన దళితవర్గ సమాఖ్య ఏర్పడటంతో దళితపదం వెలుగు చూసింది.

భారత రాజ్యాంగం ఏర్పడిన తర్వాత, ప్రభుత్వపరంగా సహకారం అందినా తరతరాల జాడ్యాన్ని నిర్మూలించలేకపోయాం. స్థూలంగా పరిశీలిస్తే వర్ణ విభజనలో పంచములై సంఘ బహిష్కృతులైన వారే దళితులు అనాలి. కాని వర్గపరంగా చూస్తే సాంఘిక, ఆర్థిక పీడనకు గురైన అల్పవర్గమంతా దళితులే అనాలి.

వర్గపోరాటానికి ప్రాముఖ్యత నిచ్చేవారిలో కూడా "దళిత" విషయమై భేదాభిప్రాయాలున్నాయి. వర్గ ధోరణిలో దళితవాదాన్ని చేర్చటంపై పలు వివాదాలున్నాయి. దళిత మేధావులు, దేశంలో కులం తప్ప వర్గం లేదంటారు. దేశంలో సాంఘిక, ఆర్థిక అసమానతలే ప్రధాన అసమానతలని వీరి భావం. ఈ అసమానత వల్ల పీడనకు గురి అవుతూ దోపిడీ చేయబడుతున్న నిమ్నకుల ప్రజాబాహుళ్యాన్ని దళితవర్గంగా ఆమోదించవచ్చు.

ఈ పీడిత వర్గంలో మహిళలు మరింత పీడనావర్గంగా భావించవచ్చు. అందుచేత దళిత మహిళలను ప్రత్యేకంగా చూడాల్సి వుంది. సాహిత్యపరంగా కూడా దళిత మహిళకి తగినంత గుర్తింపు లేదు.

1990లలో తెలుగు సాహిత్యంలో దళిత, స్త్రీవాద ఉద్యమాలు పూర్తిస్థాయిలో ఎగసిపడ్డాయి. కానీ రెండు ఉద్యమాలలోనూ దళిత మహిళ మాత్రం గుర్తించబడలేదు.

స్త్రీవాద ఉద్యమం నిజానికి దళిత కథల్లో కన్పించదు. ఎందుకంటే దళిత మహిళలు శ్రామికులు. వీరు శ్రమ విషయంలో పురుషులతో సమానత్వం సాధించారు. మధ్య తరగతి స్త్రీల విషయంలో కన్పించే స్త్రీ వాద దృష్టి సమస్యలేవీ దళిత మహిళ విషయంలో వర్తించవు.



Scanned with CamScanner

దళిత మహిళకున్న సమస్యల్లో ప్రధానమైనవి వర్ణ వివక్ష, శ్రమ దోపిడి, లైంగిక దోపిడీ మొదలైనవే. ఈ నేపథ్యంలో దళిత మహిళల సమస్యల్ని 1990 కన్నా ముందు కథలే బలంగా ప్రతిబింబించాయి అనే ఉద్దేశంతో ఆ కాలపు కథలలోని దళిత మహిళల పాత్రల్ని విశ్లేషించటం జరిగింది.

### దళిత మహిళల పాత్ర చిత్రణ :

1990కి ముందు కథల్లో అందుబాటులో వున్న విలక్షణ ఇతివృత్తాలున్న కథల్ని ఎంచుకుని పరిశీలించిన మీదట ఆ కథలలోని మహిళల పాత్రల్ని ఇలా వర్గీకరించటం జరిగింది.

1. పీడనకు బలైన మహిళలు
2. పోరాటతత్వం గల మహిళలు
3. ఇతరాలు

### పీడనకు బలైన మహిళలు :

"పన్మిషెంటు" కథ "బోయజంగయ్య" రచన. ఈ కథలో "మోతి" కొడుకుకి హత్యానేరంపై ఉరి శిక్షపడుతుంది. ఊరి పెద్ద ఆ శిక్షను రద్దు చేయిస్తానని, దానికి ప్రతిఫలంగా మోతి కోడలు "లక్ష్మి" శరీరాన్ని కాంక్షిస్తాడు. మోతి కొడుకు మీది ప్రేమతో కోడల్ని బలవంతపెట్టి ఊరి పెద్ద వద్దకు పంపుతుంది. కానీ ఉరిశిక్ష రద్దు కాదు. మోతి కొడుకుకి ఉరి వేస్తారు. గ్రామ పెద్ద కపట నాటకానికి బలైన పాత్ర లక్ష్మి.

"శివల జగన్నాథరావు" కథ "న్యాయం నీ కోటీ నాకోటీ"లో "వరాలు" దళిత మహిళ. భర్త చనిపోగా కొడుకు మీద ప్రాణం పెట్టుకు బ్రతుకుతుంది. కొడుక్కి చదువు చెప్పే పంతులుగారు ఆమె మీద మోహపడితే... కొడుకు చదువు కోసం అతని కోర్కె తీరుస్తుంది. దళిత మహిళ నిస్సహాయతకి అద్దం పట్టే పాత్ర యిది.

వి. రాజారామ్మోహనరావు కథ "కదలిక" లో ఫ్యాక్టరీ కార్మికుని భార్య "రవణ". భర్త జీతంతో ఏడుగురు బ్రతకాలి. భర్తకి సాయపడేందుకు రవణ రహస్యంగా శరీరాన్ని అమ్ముకుంటుంది. ఆర్థిక పీడనలో నలిగి బలైన దళిత మహిళ పాత్ర రవణ.

ఈయనదే మరో కథ "తోడేళ్ళ మధ్య"లో "పుల్లి" భర్త చాటు భార్య. ఆమె భర్త కల్తీసారా వ్యాపారం నడిపేవాడు. అతను అకస్మాత్తుగా చనిపోగా ఎలా బ్రతకాలో తెలీక అదే వ్యాపారం చేస్తుంది పుల్లి. పోలీసులు కేసు పెట్టగా ఆమెను కాపాడిన లాయరు శాస్త్రి ఆమెను ఉంచుకుంటాడు. జీవన పోరాటంలో ఓడిన దళిత మహిళ పుల్లి.

గద్దల భాను కథ "పాపానికి జీతం"లో అరుంధతి భర్త కుట్టిన చెప్పుల్ని దొర గారికి ఇవ్వటానికి వెళ్ళగా అతడు ఆమెను బలత్కరించబోగా ఎదురు తిరిగి నెట్టివేసి వెళుతుండగా దొర ఆమెను చంపి, దొడ్లో గొయ్యి తీసి పాతేస్తాడు. కులదురహంకారానికి బలైన పాత్ర అరుంధతి.

ఈ కాలంలో వచ్చిన కథల్లోని దళిత మహిళల పాత్రలన్నీ ఎక్కువభాగం ఇలా బలైపోయిన పాత్రలే. విప్లవ స్వభావం గలవి తక్కువ. పాఠకుల్లో ఆలోచన, సానుభూతి కల్గించేందుకు రచయితలు దళిత మహిళా పాత్రలని అన్యాయానికి బలైపోయినట్లు చిత్రించారనిపిస్తుంది.

### పోరాటతత్వం గల మహిళలు :

కొలకలూరి ఇనాక్ కథ "ఊరబావి"లో చిదంబరం భార్య ఒక అపురూప దళిత మహిళ పాత్ర. ఆలోచన, శారీరక శక్తి, పగ, తెగువ, కరుణ కలగలిసిన సంపూర్ణ స్త్రీ ఆమె. ఇనాక్ ఈమె పాత్రకు పేరుపెట్టకపోయినా పాఠకులకి చిరకాలం గుర్తుండే పాత్ర యిది. చిదంబరం భార్యని ఊరబావి వద్ద పెద్దింటి కుర్రాడు అవమానిస్తే ఆమె మామ రాముడు కొడుకుని శాంతపర్చిపంపుతాడు. ఆమె మాత్రం అవమానాన్ని మర్చిపోదు. ఫలితంగా బావిలో రాత్రికి రాత్రి ఎద్దుదట్టెం వేలాడింది. బావి దళితులకి దక్కింది. ఆమె అజ్ఞాత ప్రతీకారానికి మునసబు గడ్డివాములు దహనమయ్యాయి. ఆమె ఉగ్రరూపానికి పెద్దింటి యువకుడు తోకముడిచి పరారయ్యాడు. దళిత మహిళకు పోరాటస్ఫూర్తితో ఆదర్శంగా నిలిచే పాత్ర యిది.



Scanned with CamScanner

సి.ఎస్.రావు కథ "కొరడా"లో "సింగి" అందమైన దళిత స్త్రీ. ఆమెను లొంగదీయాలని రాయలు దొర ప్రయత్నిస్తే ఆమె లొంగదు. ఆ కక్షతో ఆమె భర్తని కట్టేసి కొడతాడు దొర. సింగి, సివంగిలా తిరగబడితే దొరని పోలీసులు రక్షించాల్సి వస్తుంది. పౌరుషవంతమైన పాత్ర సింగి.

బోయ జంగయ్య "కుండ బద్దలు కొడతా" కథలో పెద్దింటి బిడ్డ చేతిలో అవమానం పాలైన కోడలి తరపున పంచాయితీ పెట్టిన అత్త తన వాగ్ధాటితో గ్రామ పెద్దల్ని అదరగొట్టటమేకాక, న్యాయం చెయ్యకపోతే వాళ్ళ గురించి తనకు తెల్సిన రహస్యాలు బయటపెడతానని బెదిరించి మరీ న్యాయం సాధిస్తుంది.

పినాకిని కథ "మగ తోడు" లో "లచ్చుము" ధైర్య వంతురాలు. భర్త లేకున్నా ఒంటరిగా కూతుర్ని పెంచి, సమాజాన్ని ఎదిరించి కూతురు ప్రేమించిన వాడితో పెళ్ళి జరిపిస్తుంది.

బోయ జంగయ్య కథ "నిజం"లో దుర్గ తనని బలవంతంగా మైలపరచిన మోతుబరి రంగారావుని, మళ్ళీ రమ్మని పిలిచి చంపేసే ప్రతీకారేచ్ఛగల పాత్ర.

## ఇతరాలు :

అప్పటి నల్గొండ జిల్లా కలెక్టర్ ఎ. విద్యాసాగర్ రాసిన కథ "శాపలు దాగితే సెరు వెండుద్దా సారూ!" చాలా విలక్షణమైంది. ఈ కథలో "పున్నమ్మ" ఒక సజీవ దళిత స్త్రీకి ప్రతిరూపం. గిరిజన మహిళ పున్నమ్మ తన తెలివి తేటలతో ఎలా అధికారుల్ని మెప్పించి గిరిజన గ్రామీణు లందరికీ ఉపాధి కల్పించిందో తెలిపే పాత్ర యిది.

కాళీపట్నం రామారావు కథ "ఆర్తి"లో ఎర్రెమ్మ, బంగారమ్మలు వియ్యపురాళ్ళు. ఎర్రమ్మ కూతురే బంగారమ్మ కోడలు. ఆమె ఎవరింట్లో ఉండే వారికి ఒక మనిషి కూలి కలిసి వస్తుంది. ఆ కూలి కోసం వారిద్దరూ తగదా పడతారు. ఆర్థికత, బాంధవ్యాల మీద ఎలా ప్రభావం చూపుతుందో ఈ మహిళా పాత్రల ద్వారా తెలుస్తుంది.

అనిశెట్టి సుబ్బారావు కథ "పాకీది" లో "మాచి" తన కొడుకు "కోటిని" చదివించాలని ఆశ పడుతుంది. కానీ సమాజం అవకాశం ఇవ్వదు. కొడుకు కూడా తనలానే పాకీ పని చేయటం తట్టుకోలేక "మాచి" మానసికంగా "శిల" అయిపోతుంది.

## ముగింపు :

1990 పూర్వపు తెలుగు కథల్లో దళిత అంశం విస్తృతం గానే కన్పించినా స్త్రీ పాత్రలపరంగా మాత్రం రచయితలు సరైన న్యాయం చేయలేదు అనే చెప్పాలి. దళిత అంశం మీద స్త్రీ పాత్రలపరంగా రచించిన కథలు చాలా తక్కువ. వాటిలో కూడా అన్యాయానికి బలైన మహిళలనే అధికంగా రచయితలు చిత్రించారు. పోరాటస్ఫూర్తిని అందించే మహిళల్ని చిత్రించిన కథలు కొద్దిపాటే. అయితే అవి అత్యంత ప్రతిభావంతంగా వుండటం గొప్ప విషయం.

## ఉపయుక్త గ్రంథం :

1. కథా వేదిక - ప్రథమ వార్షిక సంచిక - మద్రాసు 1992
2. తెలుగు కథ సమీక్ష - వేదగిరి రాంబాబు, వేదగిరి కమ్యూనికేషన్స్, హైదరాబాద్, 1994/95/96
3. తెలుగు వచన రచనా పరిచయం - కథానిక - ఆం.ప్ర. సార్వత్రిక విశ్వ విద్యాలయం - 1986
4. దళిత సాహిత్యం - కలేకూరి ప్రసాద్ - దళిత స్త్రీ సాహిత్య పరిషత్ - విజయవాడ - 1993
5. తెలుగు కథానిక - దళిత పాత్ర చిత్రణ - డా. జె. మురళీకృష్ణ - 1996
6. గిరిజన పోరాట కథలు - కరీంనగర్ బుక్ ట్రస్ట్, 1990.

❁❁❁



Scanned with CamScanner